http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 17 మార్చి 2026

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు?'

- కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తోంది
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు
- నేను మాట్లాడిన తర్వాత రెండు రోజుల క్రితం లెటర్ రాశామని లెటర్ రిలీజ్ చేస్తున్నారు.

# దేశానికి దిక్సూచీగా తెలంగాణ

- విజన్–2047తో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- రైజింగ్ దిశగా అడుగులేస్తున్న తెలంగాణ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోంది



హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేవిధంగా బడ్జెట్ ఉంటుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్? సమావేశాలు ఇవాళ్టి నుంచి ప్రారంభమైన సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రపాత్ శుక్లా సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయన స్పీచ్‌లో ముఖ్యాంశాలివే. ప్రజా కేంద్రీకృత పాలన అనేది ప్రభుత్వ విధానమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. విజన్–2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించామన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ. 4.18 లక్షలకు చేరిందన్న - మిగతా3లో



## మళ్లీ మమత vs సువేందు

- దీదీని ఓడించడమే లక్ష్యంగా!
- బీజేపీ ఫస్ట్ లిస్ట్ రిలీజ్
- మమతపై ఒత్తిడి పెంచేందుకు బీజేపీ స్కెచ్
- భవానీపుర్, నందిగ్రామ్ సీట్లు సువేందుకు కేటాయింపు
- 2021లో నందిగ్రామ్‌లో దీదీని ఓడించిన సువేందు
- టీఎంసీకి ప్రత్యామ్నాయంగా బీజేపీని జనంలోకి తీసుకెళ్లే వ్యూహం

## బంగాల్ సీఎస్‌పై ఈసీ వేటు

- హోంశాఖ కార్యదర్శి, డీజీపీ బదిలీ
- ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన గంటల్లోనే చర్యలు
- చీఫ్ సెక్రటరీగా దుష్యంత్ నరియాలా నియామకం
- హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సంగమిత్ర ఘోష

## సొంత వాహనాలవైపే మొగ్గు

ప్రయాణాల కోసం నెలకు ఎంత ఖర్చు చేస్తున్నారో తెలుసా?

ఆటోలు, ట్యాక్సీల్లో 12 శాతం మంది ప్రయాణం తప్పని పరిస్థితుల్లో సొంత వాహనాలతో జేబులకు చిల్లు

కుటుంబ ఆదాయంలో రోజువారీ ప్రయాణానికే ఎక్కువ ఖర్చు



హైదరాబాద్

హైదరాబాద్‌లో సగటు కుటుంబ ఆదాయం రూ. 33,89 4గా ఉంది. ఇందులో ఒక వ్యక్తి కేవలం ప్రయాణాల కోసమే నెలకు రూ. 1,500 నుంచి రూ. 2000 వరకు ఖర్చు చేస్తున్నారు. నగరంలో ప్రజా రవాణా పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల కుటుంబ ఆదాయంలో గణనీయమైన భాగం రోజువారీ ప్రయాణ ఖర్చులకే ఉపయోగించాల్సి వస్తుంది. సగటున కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటారు. కానీ వీరిలో కేవలం 40.1 శాతం మాత్రమే సంపాదిస్తున్నారు. హైదరాబాద్? మెట్రోపాలిటన్? ఏరియాలో 2050 సమగ్ర మొబిలిటీ ప్లాన్?లో భాగంగా 'లీ అసోసియేట్స్'? నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. హైదరాబాద్‌లోని నివాసాలు, రహదారులు, మెట్రో స్టేషన్లు, బస్సు ప్రయాణికులు, ఎంఎంటీఎస్ ప్రయాణికుల నుంచి సమాచారాన్ని సేకరించిన ఓ - మిగతా3లో

## వారిద్దరి కోసం బ్రిక్స్ అధ్యక్ష పదవి విలువను మోదీ తగ్గిస్తున్నారు

- భారత ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్
- పశ్చిమాసియా సంక్షోభంపై ప్రకటన విడుదల చేయకపోవడంపై మండిపాటు





## దేశంలో ముడి చమురు కొరత లేదు

- 'సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోంది'
- పెట్రోల్ బంకులు యథావిధిగా పనిచేస్తున్నాయి : కేంద్రం
- దేశంలో ముడి చమురు కొరతపై కీలక ప్రకటన చేసిన కేంద్ర సర్కార్
- భారత్‌లో తగినంత పరిమాణంలో ముడి చమురు అందుబాటులో ఉందని వెల్లడి



# ఈనెల 20న రాష్ట్ర బడ్జెట్

31 వరకు సమావేశాలు!

స్పీకర్ ఛాంబర్‌లో ముగిసిన బీఏసీ సమావేశం

ఈనెల 20న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

రేపు, ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

హైదరాబాద్

స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం ముగిసింది. బీఏసీ సమావేశంలో భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, హరీశ్‌రావు, కేపీ వివేకానందగౌడ్, బీజేపీ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి, అక్బరుద్దీన్ (ఎంఐఎం), కూనంనేని సాంబశివరావు (సీపీఐ) పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహించాలనే విషయంపై చర్చించారు. ఈ నెల 20న అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ నెల 23, 24, 25, 26 తేదీల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ, పద్దులపై చర్చ జరగనుంది. రేపు, ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఈ నెల 31 అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఆదివారాలు కూడా సమావేశాలు కొనసాగించాలని ఇతర పార్టీల అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఉగాది, రంజాన్, శ్రీరామనవమి మినహా అన్ని రోజులు నడపాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశం అనంతరం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సభ్యులంతా సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యేలు మాట్లాడేలా మంత్రులు సమయం ఇవ్వాలని సూచించారు. - మిగతా3లో




## పూరి గుడిసెల్లో నివసించే వారికి గుడ్‌న్యూస్

- త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు
- ఈ నెలాఖరులో సర్వే
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే యోచనలో సర్కారు
- పూరి గుడిసెలపై సర్వే నిర్వహించనున్న ప్రభుత్వం
- గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చాలనే ఉద్దేశంతో సర్వే

# మళ్లీ మమత VS సువేందు

బంగాల్ ఎన్నికలపై బీజేపీ ఫుల్ ఫోకస్ పెట్టింది. అధికార టీఎంసీపై ఒత్తిడి పెంచే పవర్ ఫుల్ వ్యూహాన్ని కమలదళం అమలు చేస్తోంది. ఈక్రమంలోనే సోమవారం విడుదల చేసిన అభ్యర్థుల తొలి జాబితాలో రాష్ట్ర విపక్ష నేత సువేందు అధికారికి ఏకంగా రెండు సీట్లను కేటాయించింది. ఆయనకు నందిగ్రామ్, భవానీపుర్ అసెంబ్లీ స్థానాలను కేటాయించింది. సీఎం మమతా బెనర్జీని బలంగా ఎదుర్కొనేందుకు, వీలైనంత ఒత్తిడిని పెంచేందుకు ఆమెపైనే పోటీకి దింపారు. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్ స్థానంలో సువేందు అధికారి చేతిలో మమత ఓడిపోయారు. టీఎంసీ ఎమ్మెల్యే రాజీనామాతో భవానీపుర్‌లో జరిగిన బైపోల్‌లో పోటీచేసి దీదీ గెలిచారు. ఈనేపథ్యంలో ఈసారి పోల్స్‌లో భవానీపుర్ స్థానంలోనూ మమతపై సువేందు అధికారి పోటీ చేయనున్నారు. సిట్టింగ్ స్థానం కావడంతో నందిగ్రామ్‌నూ ఆయనకే బీజేపీ పెద్దలు కేటాయించారు. మమతను ఓడించగల పార్టీ, బంగాల్‌కు రాజకీయ ప్రత్యామ్నాయాన్ని చూపగల పార్టీ బీజేపీయే అనే సందేశాన్ని జనంలోకి తీసుకెళ్లేందుకే ఈ ఎత్తుగడ వేసినట్లు తెలుస్తోంది.



### 2021 ఎన్నికల్లో అసలేమైంది?

2021 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను నిశితంగా పరిశీలిస్తే, నందిగ్రామ్ స్థానంలో 1,956 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి, విపక్ష నేత సువేందు అధికారి చేతిలో సీఎం మమతా బెనర్జీ (టీఎంసీ) ఓడిపోయారు. కానీ ఆ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక అసెంబ్లీ సీట్లను గెల్చుకొని అతిపెద్ద రాజకీయ పార్టీగా టీఎంసీ అవతరించింది. మమత ముఖ్యమంత్రి కావాలంటే, ఎమ్మెల్యేగా ఎన్నిక కావాలి. మమతకు అవకాశం ఇవ్వడం కోసం భవానీపూర్ టీఎంసీ ఎమ్మెల్యే శోభందేబ్ ఛటోపాధ్యాయ రాజీనామా చేశారు. ఆ స్థానంలో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీచేసి దీదీ గెలిచారు. ఈ బై పోల్‌లో దీదీకి సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి ప్రియాంక టిబ్రేవాల్‌పై 58,832 ఓట్ల భారీ మెజారిటీ వచ్చింది. అంతకుముందు టీఎంసీ తరపున గెలిచిన శోభందేబ్ ఛటోపాధ్యాయకు 28వేల ఓట్ల మెజారిటీయే వచ్చింది. అంటే మమత మెజారిటీ డబుల్ అయ్యింది. ఆ బై పోల్‌లో మమతా బెనర్జీకి 84,709 ఓట్లు రాగా, ప్రియాంక టిబ్రేవాల్‌కు 26,320 ఓట్లు వచ్చాయి. ఈసారి భవానీపుర్ స్థానంలోనూ మమతను మళ్లీ సువేందు అధికారి ఢీకొనబోతుండటం చర్చనీయాంశంగా మారింది.

### సువేందుకు 2 సీట్లు – బీజేపీ వ్యూహమిదీ

నేరుగా సీఎం మమతను ఢీకొనడం ద్వారా రాష్ట్రానికి రాజకీయ ప్రత్యామ్నాయాన్ని అందించే సత్తా బీజేపీకే ఉందనే సందేశాన్ని ప్రజల్లోకి పంపాలని కమలదళం భావిస్తోంది.

2021లో నందిగ్రామ్‌లో దీదీని బీజేపీ అభ్యర్థి ఓడించిన అంశాన్ని, ఈసారి భవానీపుర్‌లోనూ ఆమెతో సువేందు తలపడుతున్న విషయాన్ని జనంలోకి తీసుకెళ్లనున్నారు.

భవానీపుర్ అసెంబ్లీ నియోజకవర్గంపైనే ఎక్కువ ఫోకస్ చేసేలా మమతపై ఒత్తిడిని పెంచాలనే వ్యూహంతో బీజేపీ ఉంది. సొంత సీటుపై మమత ఫోకస్ పెరిగితే, రాష్ట్రంలోని ఇతర సీట్లలో టీఎంసీ గెలుపు కోసం ఆమె వ్యూహరచనను సిద్ధం చేయడం కష్టతరం అవుతుందని కమలదళం భావిస్తోంది. సువేందు అధికారి వ్యక్తిగత భావాలు, అభిప్రాయాలకూ బీజేపీ సముచిత ప్రాధాన్యాన్ని ఇస్తోంది. నందిగ్రామ్ స్థానంతోనే తాను ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యానని సువేందు అంటున్నారు. దీంతో ఆయనకు సిట్టింగ్ స్థానాన్ని కూడా బీజేపీ పెద్దలు కేటాయించారు. కేవలం సీఎం మమతపై ఒత్తిడి పెంచేందుకు, ఎన్నికల వ్యూహరచనపై నుంచి ఆమె ఏకాగ్రతను భంగపరిచేందుకే భవానీపుర్ నుంచి సువేందును బరిలోకి దింపుతున్నారు. ఒకవేళ సీఎం మమతను భవానీపుర్‌లోనూ ఓడిస్తే, సువేందు నిర్ణయం ఎలా ఉంటుందో వేచిచూడాలి.

### 144 మంది అభ్యర్థులతో బీజేపీ ఫస్ట్ లిస్ట్

బంగాల్ శాసనసభలో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. తాజాగా సోమవారం అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ విడుదల చేసింది. ఇందులో 144 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు, సీనియర్ నేత దిలీప్ ఘోష్‌కు ఖరగ్‌పూర్ సదర్ సీటును కేటాయించింది. భవానీపుర్, నందిగ్రామ్ స్థానాలను విపక్ష నేత సువేందు అధికారికి ఇచ్చింది. అగ్నిమిత్ర పాల్‌కు అసన్‌సోల్ దక్షిణ అసెంబ్లీ స్థానం దక్కింది. మాజీ రాజ్యసభ ఎంపీ స్వపన్ దాస్ గుప్తాకు రాస్‌బెహారీ స్థానాన్ని ఇచ్చారు. కాగా, 2021 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీకి చెందిన టీఎంసీ పార్టీ 215 సీట్లతో విజయం సాధించింది. బీజేపీకి 77 సీట్లు వచ్చాయి. ఈసారి బంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. మే 4న బంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల ఓట్ల లెక్కింపును నిర్వహిస్తారు.

### కేరళలో 47 మందితో బీజేపీ తొలి జాబితా

కేరళలోనూ అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ రిలీజ్ చేసింది. ఇందులో 47 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌కు నేమోమ్ సీటును, మాజీ కేంద్ర మంత్రి వి మురళీధరన్‌కు కజకూట్టమ్ సీటును కేటాయించింది. మాజీ కేంద్రమంత్రి జార్జ్ కురియన్‌ను కంజీరపల్లి స్థానం నుంచి బరిలోకి దింపింది. పీసీ జార్జ్‌కు పూంజార్, ఆర్ శ్రీలేఖకు వట్టియూర్‌కావు, పద్మజా వేణుగోపాల్‌కు త్రిసూర్, రాజీ ప్రసాద్‌కు కున్నతూర్, ఆర్ రష్మీకి కొట్టారక్కర, శోభా సురేంద్రన్‌కు పాలక్కడ్, నవ్య హరిదాస్‌కు కోజికోడ్ నార్త్, కవిత కేఎస్‌కు సుల్తాన్ బాథెరీ సీట్లను కేటాయించింది. కేరళలో ఏప్రిల్ 9న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది.

# దేశంలో ముడి చమురు కొరత లేదు

దేశంలో ముడి చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేసింది. భారతదేశం అంతటా ఇంధన సరఫరా స్థిరంగా ఉందని పేర్కొంది. ముడి చమురు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉందని, అన్ని శుద్ధి కర్మాగారాలు వాటి అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ వెల్లడించారు. "దేశంలో తగినంత పరిమాణంలో ముడి చమురు అందుబాటులో ఉంది. అన్ని శుద్ధి కర్మాగారాలు అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దేశంలో పెట్రోల్ పంపులు సాధారణంగా పనిచేస్తున్నాయి. ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత ఉన్నట్లు నివేదికలు రాలేదు." అని సుజాత శర్మ తెలిపారు. దేశంలో ఇంధన లభ్యతకు సంబంధించి కొన్ని ప్రాంతాలలో ఆందోళనల నేపథ్యంలో ఈ మేరకు ఆమె వివరణ ఇచ్చారు.

### 'సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోంది'

పెట్రోలియం సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోందని పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్ పంపిణీలో ఎటువంటి అంతరాయం లేదని పేర్కొన్నారు. రిటైల్ అవుట్‌లెట్‌లో ఇంధనం నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చమురు మార్కెటింగ్ కంపెనీలు సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని వెల్లడించారు.

### ముంద్రా పోర్టుకు చేరుకోనున్న నౌకలు

మరోవైపు, శివాలిక్ నౌకలో ఎల్పీజీ క్యారియర్‌ను తీసుకొస్తున్నామని కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అధికారి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఆ నౌకను త్వరలోనే గుజరాత్‌లోని ముంద్రా ఓడరేవులో డాకింగ్ చేయనున్నట్లు చెప్పారు. "పర్షియన్ గల్ఫ్ నుంచి హర్మూజ్ జలసంధిని దాటి



శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ ఈ రోజు (సోమవారం) సాయంత్రానికి ముంద్రా పోర్టుకు చేరుకుంటుంది. ఆ నౌక రాకముందే సరుకును విడుదల చేయడంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా డాక్యుమెంటేషన్, ప్రాధాన్యత బెర్తింగ్ వంటి వాటిని ఓడరేవులో ఏర్పాటు చేశాం." అని రాజేశ్ సిన్హా స్పష్టం చేశారు.

"పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని అందరూ భారతీయ నావికులు సురక్షితంగా ఉన్నారు. గత 24 గంటల్లో ఎటువంటి దుర్ఘటన జరగలేదు. మేము వారి పరిస్థితిపై నిరంతరం నిఘా ఉంచాం. ప్రతి నౌక, అందులోని సిబ్బందితో సంప్రదింపులు జరుపుతున్నాం. 22 భారతీయ జెండా కలిగిన నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోని హర్మూజ్ జలసంధికి పశ్చిమాన ఉన్నాయి. ఆ నౌకల్లో 611 మంది భారతీయ నావికులు ఉన్నారు. మార్చి 14న యూఏఈ నుంచి బయలుదేరిన భారత జెండా ఉన్న నౌక జాగ్ లాడ్కి దాదాపు 81,000 టన్నుల ముర్బన్ ముడి చమురును మోసుకొస్తోంది. అది భారత్‌వైపునకు సురక్షితంగా ప్రయాణిస్తోంది. ఆ నౌకలో ఉన్న భారతీయ నావికులందరూ సేఫ్‌గా ఉన్నారు. వారు మంగళవారం ముంద్రా పోర్టుకు చేరుకుంటారు." అని రాజేశ్ సిన్హా పేర్కొన్నారు.

### దేశానికి తిరిగొచ్చిన 2,20,000 మంది భారతీయులు

యూఏఈ, సౌదీ అరేబియా, ఒమన్, ఖతార్‌తో సహా వివిధ గల్ఫ్ దేశాల నుంచి 45 విమానాలు సోమవారం భారత్?లోని వివిధ విమానాశ్రయాలకు చేరుకోనున్నాయని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సీమ్ మహాజన్ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు సుమారు 2,20,000 మంది భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఖతార్ గగనతలం పాక్షికంగా తిరిగి తెరుచుకోవడంతో అక్కడి నుంచి విమానాలు భారత్‌కు నడుస్తున్నాయని వెల్లడించారు. సోమవారం, మంగళవారం నాడు ఖతార్ నుంచి మూడు విమానాలు భారత్‌కు చేరుకుంటాయని స్పష్టం చేశారు. "మార్చి 13న ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన ఒక దాడిలో దురదృష్టవశాత్తు ఇద్దరు భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీ మృతుల కుటుంబాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఒమన్ అధికారులతో టచ్‌లో ఉంది. మృతుల భౌతిక కాయాలను త్వరలోనే భారత్‌కు తరలించే అవకాశం ఉంది. ఇరాన్ నుంచి దాదాపు 90 మంది భారతీయులు భూ సరిహద్దు ద్వారా అజర్‌బైజాన్‌లోకి ప్రవేశించారు. అలాగే 550 మంది భారతీయ పౌరులు భూ సరిహద్దు మార్గం ద్వారా అర్మేనియాలోకి ప్రవేశించారు." అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అసీమ్ మహాజన్ పేర్కొన్నారు.

# వారిద్దరి కోసం బ్రిక్స్ అధ్యక్ష పదవి విలువను మోదీ తగ్గిస్తున్నారు

బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమాసియా వివాదంపై సమష్టి ప్రకటన విడుదల చేయకపోవడంపై కాంగ్రెస్ మండిపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవడానికి, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో తన స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించాలనే కోరికతో నరేంద్ర మోదీ బ్రిక్స్ కూటమి అధ్యక్ష పదవి స్థాయిని తగ్గిస్తున్నారని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "2026లో బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తామని భారత్ గొప్పలు చెప్పుకుంటోంది. కానీ ఇప్పటివరకు ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా చేసిన వైమానిక దాడులపై స్పందించలేదు. అలాగే గల్ఫ్ దేశాలలోని సైనికేతర లక్ష్యాలపై ఇరాన్ చేస్తున్న దాడులు, హిందూ మహాసముద్రంలో అమెరికా నేవీ ఇరాన్ నేవీకి చెందిన యుద్ధనౌకపై చేసి దాడిపై సమష్టి ప్రకటన విడుదల చేయడానికి భారత ప్రభుత్వం ధైర్యం చేయలేదు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను శాంతింపజేయడానికి, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో తన స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించాలనే కోరికతో మోదీ బ్రిక్స్ అధ్యక్ష పదవి విలువ, హోదాను తగ్గిస్తున్నారు." అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

### 'దౌత్య మార్గం, చర్చలతోనే సమస్య పరిష్కారం'

"2025 జూన్ 13 నుంచి ఇరాన్‌పై జరుగుతున్న సైనిక దాడులపై మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఈ దాడులు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘిస్తూ చేస్తున్నవే. ఇరుపక్షాలు హింసా మార్గాన్ని వీడి శాంతిని పునరుద్ధరించాలి. ఘర్షణలను దౌత్యమార్గాలు,



చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి." అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు.

ఖమేనీ హత్యపై మోదీ మౌనం వహిస్తున్నారు : కాంగ్రెస్

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ హత్యపై మౌనం వహిస్తున్నారని గత వారం కూడా ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ విరుచుకుపడింది. ఒక రాజీపడిన ప్రధాని (మోదీని ఉద్దేశించి) తన అమెరికన్, ఇజ్రాయెల్ స్నేహితుడిని వ్యతిరేకించకుండా ఉండాలనుకుంటున్నారని ఆరోపించింది. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను భారత్ ఖండించిందని, కానీ ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ చేపట్టిన దాడులపై సైలెంట్‌గా ఉండిపోయిందని విమర్శలు గుప్పించింది.

### పార్లమెంట్‌లో చర్చకు డిమాండ్

పశ్చిమాసియాలోని పరిస్థితులు, దాని వల్ల భారతదేశంపై పడే ప్రభావంపై పార్లమెంట్ ఉభయ సభలలో చర్చ జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే పార్లమెంట్ ఉభయ సభల్లో పశ్చిమా సంక్షోభంపై చర్చకు మోదీ సర్కార్ భయపడుతోందని పేర్కొంది. అలాంటి చర్చను అనుమతించడానికి మొండిగా వ్యవహరిస్తోందని మండిపడింది. దీంతో భారత ప్రభుత్వ విదేశాంగ విధానం బహిర్గతమైందని పేర్కొంది.

### జైశంకర్ కీలక ప్రకటన

గత సోమవారం పార్లమెంటు ఉభయ సభలలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పశ్చిమాసియా యుద్ధం గురించి కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయని, యుద్ధ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని స్పష్టం చేశారు. చర్చలు, దౌత్యపరంగా సమస్య పరిష్కారమవుతుందని భారత్ నమ్ముతుందని అన్నారు. పశ్చిమాసియా ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతపై తమ ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. మిడిల్ ఈస్ట్‌లోని పరిస్థితులను ప్రధాని మోదీ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. శాంతికి ఎలాంటి విఘాతం కలిగినా ప్రపంచం మట్నత్తం ప్రభావం ఉంటుందన్నారు.

### పార్లమెంట్‌ను కుదిపేసిన పశ్చిమాసియా యుద్ధం

అయితే జైశంకర్ ప్రకటన పట్ల కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. పశ్చిమాసియా సంక్షోభంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. పశ్చిమాసియా పరిస్థితిపై పార్లమెంటులో జైశంకర్ చేసిన ప్రకటనను నిరర్థకమైనదిగా అభివర్ణించింది. నరేంద్ర మోదీ విదేశాంగ విధానం బాగోలేదని ఆరోపించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభలో నిరసనలు చేశారు. ఆ సమయంలో ప్లకార్డులను ప్రదర్శించారు.ఖ

## బంగాల్ సీఎస్‌పై ఈసీ వేటు




బంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చేపట్టింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే రాష్ట్ర ప్రభుత్వంలోని పలువురు కీలక సీనియర్ అధికారులను పదవుల నుంచి తప్పిస్తూ కొత్త నియామకాలు ప్రకటించింది. స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. మార్చి 15 తేదీన కోల్‌కతాలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఎన్నికల సంఘం ఒక లేఖ పంపింది. ఆ లేఖలో బంగాల్? అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన అనంతరం, ఆ బదిలీలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఆదేశాల ప్రకారం 1993 బ్యాచ్ ఐఏఎస్ అధికారి దుష్యంత్ నరియాలాను రాష్ట్ర ప్రభుత్వ కొత్త చీఫ్ సెక్రటరీగా నియమించాలని తెలిపింది. ఇప్పటి వరకు ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న నందిని చక్రబర్తిని ఆ పదవి నుంచి తప్పించింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఆమెను ఎలాంటి ఎన్నికలకు సంబంధించిన బాధ్యతల్లోనూ నియమించకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అదే విధంగా మరో కీలక మార్పుగా 1997 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సంగమిత్ర ఘోష్‌ను రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. ఈ నియామకాలు వెంటనే అమలులోకి తీసుకురావాలని ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్నికల సంఘం కార్యదర్శి సుజీత్ కుమార్ మిశ్రా సంతకంతో జారీ చేసిన ఆదేశాల్లో ఈ మార్పులను వెంటనే అమలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన అధికారులు తమ బాధ్యతలు స్వీకరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మధ్యాహ్నం 3 గంటల లోపు నివేదిక సమర్పించాలని కూడా సూచించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుంది. ఆ తరువాత రాష్ట్ర పరిపాలనా వ్యవస్థపై ఎన్నికల సంఘం నేరుగా పర్యవేక్షణ చేపడుతుంది. తాజాగా బంగాల్ డీజీపీని మార్చింది. పీయూష్ పాండే స్థానంలో సిద్ధ్ నాథ్ గుప్తాను డీజీపీగా నియమించింది. సుప్రతిమ్ సర్కార్ స్థానంలో కోల్‌కతా పోలీస్ కమిషనర్‌గా అజయ్ కుమార్ నంద్‌ను నియమించింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పక్షపాతం లేకుండా ఉండేందుకు పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పులు చేయడం సాధారణమని అధికారులు చెబుతున్నారు. ఇదే క్రమంలో రాష్ట్ర హోంశాఖ సెక్రటరీ జగదీష్ ప్రసాద్ మీనాను కూడా పదవి నుంచి తప్పించినట్లు సమాచారం. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమీక్షించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా నిష్పక్షపాతంగా పనిచేయాలని ఎన్నికల సంఘం భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గత ఎన్నికల సమయంలో కూడా పలు పోలీసు అధికారులు, పరిపాలనా అధికారులపై పక్షపాతం ఆరోపణలు వచ్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. ఇక బంగాల్? అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటించింది. మొత్తం 294 అసెంబ్లీ నియోజకవర్గాలకు రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. మొదటి దశలో ఏప్రిల్ 23న 152 స్థానాలకు ఓటింగ్ జరుగుతుంది. రెండో దశలో ఏప్రిల్ 29న మిగిలిన 142 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహిస్తారు. అన్ని రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4న చేపట్టనున్నారు. అదే రోజున ఫలితాలు వెలువడనున్నాయి. ఈసారి ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలన్న ప్రతిపక్ష పార్టీల డిమాండ్‌ను కూడా ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. గత 2021 అసెంబ్లీ ఎన్నికలు ఎనిమిది దశల్లో నిర్వహించగా, ఈసారి రెండు దశల్లోనే పోలింగ్ జరగనుంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల సంఘం మధ్య గత కొన్ని నెలలుగా పలు అంశాలపై విభేదాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఓటర్ల జాబితా సవరణ, బూత్ లెవల్ అధికారులకు చెల్లింపులు వంటి అంశాలపై ఇరువైపులా వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే రాష్ట్ర పరిపాలనలో అగ్రస్థాయి అధికారుల బదిలీలు జరగడం రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, హోమ్ సెక్రటరీ స్థాయి అధికారులను ఒకేసారి మార్చడం అరుదైన పరిణామం.

## భారత్‌కు భారీ ఊరట.. క్షేమంగా ముంద్రా పోర్టుకు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌కు ఇంధన సరఫరా విషయంలో భారీ ఊరట లభించింది. ఖతార్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ)తో బయలుదేరిన 'శివాలిక్' అనే భారత నౌక, అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని దాటి సోమవారం సాయంత్రం 5 గంటలకు గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. ఈ నౌకలో సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు నౌకలు కలిపి మొత్తం 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని భారత్‌కు తీసుకువస్తున్నాయి. శివాలిక్ ఇప్పటికే తీరానికి చేరుకోగా, 'నందా దేవి' అనే మరో ట్యాంకర్ రేపు ఉదయం గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు రానుంది. ఈ విషయాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ కుమార్ సిన్హా ధృవీకరించారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని సిన్హా స్పష్టం చేశారు. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన 22 భారత నౌకలు ఉన్నాయని, వాటిలో 611 మంది సిబ్బంది ఉన్నారని తెలిపారు. వీటితో పాటు, యూఏఈ నుంచి సుమారు 81,000 టన్నుల ముడిచమురుతో వస్తున్న 'జగ్ లాడ్కీ' నౌక కూడా ముంద్రా పోర్టుకు వస్తోందని, ఆ నౌకలోని సిబ్బంది కూడా క్షేమంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో దాదాపు 20 శాతం హోర్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో, అధికారులు నౌకల కదలికలను నిశితంగా గమనిస్తూ, షిప్పింగ్ లైన్లకు అవసరమైన మద్దతును అందిస్తున్నారు.

# దేశానికి దిక్సూచీగా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి
ఆయన క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నామన్నారు. 2031 నాటికి పట్టణ జనభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా వేస్తున్నామన్నారు. జీహెచ్?ఎంసీని ఇటీవలే మూడు కార్పొరేషన్లుగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంను నాలుగు కమిషనరేట్లుగా విభజించామన్నారు. హైడ్రా సంస్థ ద్వారా రూ.60 వేల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడుకున్నామన్నారు.

**బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్లు**

23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని గవర్నర్? శివప్రతాప్ శుక్లా అన్నారు. జీసీసీ(గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు) 20 శాతం ఆతిథ్యం ఇస్తూ భాగ్యనగరం తెలంగాణ కొనసాగుతుందన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్? అన్నారు. సాగునీటి రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్? తెలిపారు.

"ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్ ఉంటుంది. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం. మూసీ నదిని ప్రక్షాళన చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నరేగా ద్వారా 6.52 కోట్ల పనిదినాల ఉపాధి కల్పించాం. ఎస్హెచ్జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు



ప్రణాళికలు రూపొందించాం. ఆరోగ్య మౌలిక సదుపాయాల కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం"- శివప్రతాప్? శుక్లా, గవర్నర్

**మహాలక్ష్మి పథకం ద్వారా రూ.9,222 కోట్లు ఆదా**

గత సంవత్సరం వానాకాలం సీజన్?లో రైతభరోసా పథకం కింద రూ.8,744 కోట్లు ఇచ్చామని గవర్నర్? తన ప్రసంగంలో పేర్కొన్నారు. పంట రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.20,616 కోట్లు ఖర్చు చేసిందన్నారు. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యాన్ని అందిస్తున్నాం. రాష్ట్రంలో పెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. మహిళా స్వయం శక్తి సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ స్పెషల్? టీం ద్వారా డ్రగ్స్సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ(తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక బోర్డులను సంస్కరించామన్నారు. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశామని గవర్నర్? తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# సొంత వాహనాలవైపే మొగ్గు

-మొదటిపేజీ తరువాయి
విస్తృత క్షేత్రస్థాయి సర్వే ఆధారంగా ఈ నివేదిక రూపొందించారు. ఈ సమాచారం ఆధారంగా సమగ్ర మొబిలిటీ ప్లాన్? ముసాయిదా పత్రాన్ని సమీక్షించడానికి ఇటీవల కార్యశాల నిర్వహించారు.

**64 శాతం వ్యక్తిగత వాహనాలే**

ఉదయం రద్దీ సమయాల్లో 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యలో కేవలం 24 శాతం మంది ప్రయాణికులు మాత్రమే బస్సులు, మెట్రో లేదా ఎంఎంటీఎస్? సేవలను వినియోగించుకుంటున్నారు. ఇక మరో 12 శాతం మంది ఆటో- టాక్సీలపై ఆధారపడుతున్నారు. మిగత 64 శాతం మంది ప్రయాణికులు బైకులు, కార్ల వంటి తమ సొంత వ్యక్తిగత వాహనాలను ఉపయోగించి ప్రయాణిస్తున్నారు. బస్సుల్లో విపరీతమైన రద్దీ కారణంగా ప్రయాణికులు తరచుగా డోర్?ల వద్ద వేలాడుతూ ప్రమాదకర రీతిలో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇక మెట్రో విషయానికొస్తే ట్రైన్?లో అడుగు పెట్టడానికి తగినంత స్థలం కూడా దొరకడం లేదు. మరోవైపు ఎంఎంటీఎస్? సేవలకు వచ్చే ఆదరణ అంతంత మాత్రంగానే ఉంది. దీనికి ప్రధాన కారణం ప్రయాణ వేళలకు ట్రైన్లు రాకపోవడమే.

**వాహనాల సంఖ్యలో పెరుగుదల :**

ఆగస్టు 31, 2024 నాటికి హైదరాబాద్లో మొత్తం వాహనాల సంఖ్య 92.13 లక్షలకు చేరుకుంది. ఈ వాహనాల సంఖ్యలో 16.15 లక్షల కార్లు, 67.58 లక్షల ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. అయితే మొత్తం వాహనాల సంఖ్య ఎప్పుడో కోటిని దాటేసింది.

సగటున ప్రతిరోజూ 1,219 కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి. ప్రస్తుతం ఈ సంఖ్య 1,500కి పైగా పెరిగింది. 2024 నాటికి నగర అంతర్గత ప్రయాణాల డిమాండ్ రోజుకు 1.53 కోట్ల ప్రయాణాలకు చేరుకుంటుందని అంచనా.



నగరంలోకి ప్రవేశించే, బయటకు వెళ్లే వాహనాల సంఖ్య 3,56,000గా ఉంది. వీటిలో 2,85,000 ప్రయాణికుల వాహనాలు కాగా, 71 వేల గూడ్స్? రవాణా వాహనాలు ఉన్నాయి.

ప్రజా రవాణా నెట్వర్క్ను విస్తరించడానికి మాస్టర్ ప్లాన్లో రూపొందించిన వ్యూహాలను అమలు చేయడానికి సగటున ఏడాదికి రూ.15 వేల కోట్ల ఖర్చు అవసరముంటుంది.

సొంత వాహనాలు పెరగడానికి కారణం ఇదేనా! : ప్రస్తుతం మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా వాహనాల వినియోగం కూడా పెరుగుతోంది. ఇప్పుడు ఒకే కుటుంబంలో రెండు లేదా మూడు ద్విచక్ర వాహనాలతో పాటు ఒక కారు కూడా ఉండటం సాధారణమైపోయింది. స్థానిక వాహనాల సంఖ్యను పరిశీలిస్తే సగటున ప్రతి పది మందికి ఒక వాహనం చొప్పున ఉన్నట్లు తేలింది. ఈ వినియోగం ఇంతగా పెరగడానికి ఒక ప్రధాన కారణం కొవిడ్-19 మహమ్మారి సమయంలో నెలకొన్న పరిస్థితులు. ఆ సమయంలో చాలా మంది ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థల కంటే వ్యక్తిగత వాహనాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాని ఫలితమే ద్విచక్ర వాహనాలు, కార్ల సంఖ్య గణనీయంగా పెరగడం.

# పూరి గుడిసెల్లో నివసించే వారికి గుడ్న్యూస్

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. ఈ నేపథ్యంలోనే పూరి గుడిసెలు, టార్పాలిన్?లతో నిర్మించుకున్న ఇళ్ల సర్వేను సర్కారు నిర్వహించనుంది. హౌసింగ్ కార్పొరేషన్? ఆధ్వర్యంలో మార్చి చివరి వారంలో గ్రామాల వారీగా సర్వేను చేపట్టి నివేదికను తయారు చేయనుంది. ఇందులో గుర్తించిన బడుగులకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వనుంది. ఇప్పటికే మంజూరైన ఇళ్లను ఎవరైనా కట్టుకునేందుకు ఆసక్తి చూపించనట్లయితే వారి అనుమతితో సర్వే ద్వారా గుర్తించిన పేదలకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సర్వేలో ప్రస్తుతం పూరి గుడిసెలు ఉండి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులను గుర్తిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. వాటిలో 2,63,058 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ఈ సర్వే కొనసాగనున్నట్లుగా తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో ఈ మేరకు సర్కారు నిర్ణయించింది.

**నిర్మితి కేంద్రాల పునరుద్ధరణ**

నిరుపేదలకు చౌక ధరకే ఇంటి నిర్మాణ సామగ్రిని అందించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన నిర్మితి కేంద్రాలను పునరుద్ధరించాలని సర్కారు నిర్ణయించింది. వీటిని మహిళా సంఘాలకు లీజుకు ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇటుక, ఉక్కు లాంటి సామగ్రిని తక్కువ ధరకే అందించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తారు. రాష్ట్రంలో అవసరమైన చోట



ఇసుక బజార్లను ప్రారంభిస్తారు. మన ఇసుక వాహనం ద్వారా లబ్ధిదారులకు అందించే విధంగా నిర్ణయం తీసుకున్నారు.

**ఇప్పటికీ ముగ్గు పోయనివారి ఇళ్లు రద్దు**

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. సొంత ఇళ్లులేని పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇళ్లను నిర్మించుకుంటున్నారు. అయితే కొంతమంది మాత్రం నెలలు గడుస్తున్నప్పటికీ పనులు ప్రారంభించట్లేదు. ఇలాంటి తరహా లబ్ధిదారుల వివరాలపై సర్కారు దృష్టిసారించింది. ఇప్పటికీ ముగ్గు పోయని వారు ఎవరైనా ఉంటే, అలాంటి వారికి మంజూరైన ఇళ్లను రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. డివిజినల్? ఇంజినీర్లు, ఏఈలు క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. అయినప్పటికీ కొంతమంది నుంచి సరైన స్పందన కనిపించడం లేదు. దీంతో ఇళ్లు మంజూరైనప్పటికీ గత ఆరు నెలలుగా పునాదులకు ముగ్గు కూడా పోయని లబ్ధిదారుల జాబితాను అధికారులు రూపొందిస్తున్నారు. దీని ఆధారంగానే అలాంటి లబ్ధిదారుల పేర్లను రద్దు చేసి, అర్హుల్లో వేరొకరికి లబ్ధిచేకూర్చేవిధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా దీనిపై పూర్తిస్థాయిలో తమకు ఆదేశాలు రాలేదని అధికారులు చెబుతున్నారు.

**ఈ నెల చివరి నాటికి లక్ష గృహ ప్రవేశాలు**

మార్చి నెల చివరి నాటికి లక్ష ఇళ్లల్లో గృహప్రవేశాలు చేయించడమే లక్ష్యమని తెలంగాణ హైసింగ్ కార్పొరేషన్? ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్. ఇప్పటికే ఐదు వేల ఇళ్లలో గృహప్రవేశాలు జరిగాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్? ద్వారా లబ్ధిదారులు తమ సమస్యలను నేరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. వివరాలన్నీ అప్?లోడ్ చేసినలోగా బిల్లలను చెల్లిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో పలుచోట్ల ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని వివరించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రక్రియ ఉంటుందదన్నారు. మధ్యతరగతి ప్రజలకోసం లాభాపేక్ష లేకుండా సగం ధరకే ఇళ్లు నిర్మించేందుకు కొత్త పాలసీని తీసుకువస్తున్నట్లుగా గౌతమ్ వివరించారు.

## ఈనెల 20న రాష్ట్ర బడ్జెట్

-మొదటిపేజీ తరువాయి
ఎమ్మెల్యేలు మాట్లాడేందుకు తాను కూడా సమయం ఇస్తానని తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సీఎల్పీ భేటీకి పలువురు ఎమ్మెల్యేలు రాకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చే సమాచారం కలిగి ఉండాలని సూచించారు.

పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్లోనే అందరూ స్పందించాలి

ప్రజా ప్రభుత్వంలో మూడవ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని, ప్రభుత్వ ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ ప్రసంగంలో వివరించారని, గవర్నర్ ప్రసంగం మన ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇక గత ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని, మన భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే దానిపై దృష్టిసారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై విప్?ల మధ్య సమన్వయం ఉండాలని, సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృధా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని ఆదేశించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమకు సబ్జెక్ట్ మాట్లాడటానికి కూడా సమయం ఇవ్వలేదని, సీఎల్పీ నేతగా ఉన్న భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని గుర్తు చేశారు.

సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నన్ను సభకు రాకుండా చేశారని, అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని సీఎం ఆదేశించారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని, సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాలు పర్యటించి సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్?లోనే అందరూ స్పందించాలని, ఇది మన ప్రభుత్వమని, ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్ నే వచ్చే ఎన్నికలకు ఎజెండా అవుతుందని స్పష్టం చేశారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని, 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని ఆదేశించారు.

**నిరసనకు కూడా అవకాశం ఇవ్వాలి**

బీఏసీ సమావేశం అనంతరం పలువురు నేతలు మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహ ప్రారంభోత్సవానికి తమని ఆహ్వానించలేదని హరీష్ రావు తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు 30 వరకు నిర్వహిస్తామని అన్నారని, అందులో ఐదు సెలవులు ఉన్నాయని, ఆరు, ఏడు పని దినాలు కూడా ఉండవని, సమావేశాలు పొడిగించాలని అడిగామని అన్నారు. 31 వరకు నిర్వహించాలని, అవసరమైతే ఆదివారాలు కూడా పెట్టాలని అడిగామని, సీఎంతో మాట్లాడి చెబుతామని అన్నారని చెప్పారు. బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతుంటే మంత్రులు పదేపదే అడ్డుపడుతున్నారని చెప్పామని, సీఎం, సంబంధిత మంత్రి, శాసనసభా వ్యవహారాల మంత్రి తప్ప ఇతరులు జోక్యం చేసుకోకుండా చూడాలని కోరామని, చేస్తానని స్పీకర్ చెప్పారని, పాయింట్ ఆఫ్ ఆర్డర్, నిరసనకు కూడా అవకాశం ఇవ్వాలని అడిగామని, ఇస్తామని స్పీకర్ చెప్పారని అన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రైవేట్ బిల్లు పెడతామని, అనుమతించాలని కోరామని, బీఆర్ఎస్?కు తక్కువ సమయం ఇస్తున్నారని, బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు కాకుండా మినిట్స్?లో వేరే పెడుతున్నారని వాటిని కనీసం పట్టించుకోవడం లేదని గుర్తు చేశామని అన్నారు. బీఏసీ నిర్ణయాలు అమలు చేయకపోతే తర్వాత సమావేశాన్ని బాయ్ కాట్ చేస్తామని చెప్పామని అన్నారు. సభా హక్కుల కమిటీ ఏర్పాటు చేయాలని గట్టిగా అడిగామని, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక చేపట్టకపోతే సభా హక్కుల ఉల్లంఘన కమిటీ బాధ్యతలు స్పీకర్ చేపట్టాలని కోరామని, స్వల్పకాలిక చర్చ కోసం బీఆర్ఎస్ తరపున 19 అంశాలను ఇచ్చామని, కనీసం సగమైనా చర్చకు తీసుకోవాలని కోరామని, బిల్లులు ముందు ప్రవేశపెడితే చదువుకునేందుకు అవకాశం ఉంటుందని, కనీసం రెండు రోజులైనా సమయం ఇవ్వాలని కోరామని పేర్కొన్నారు. తొమ్మిది గంటలకే సమావేశాలు పెట్టాలని కోరామని, నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా ఇవ్వాలని కోరామని వెల్లడించారు.

**ప్రభుత్వం సమావేశాల రోజులు తగ్గిస్తుంది**

బీఏసీ సమావేశంలో మంత్రి అనాలోచిత నిర్ణయం స్పష్టమైందని బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సమస్యల నుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం సమావేశాల రోజులు తగ్గిస్తుందని విమర్శించారు. కనీసం 30 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కోరామని, ఐదారు రోజులు బడ్జెట్ పైన చర్చ పెట్టి ఆమోదం తెలుపుకోవాలని చూస్తుందని, ప్రభుత్వం సమస్యలపైన చర్చించకుండా తప్పించుకుంటుందని తెలిపారు. గవర్నర్ ప్రసంగం చూస్తే పేదవాడికి భరోసా ఇచ్చేలా లేదని, ఇచ్చిన హామీల అమలుపై గవర్నర్ ప్రసంగంలో లేదని అన్నారు. లెక్కకు మించిన లక్షలాది అప్పు ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. అప్పుల విషయం గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేదని, గవర్నర్ ప్రసంగంలో పస లేదని, బీఏసీ సమావేశంలో సభ ఎన్ని రోజులు నడుపుతారనే స్పష్టత లేదని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు సైలెంట్గా ఉన్నారు?'

**హైదరాబాద్:** కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్రావు. అసెంబ్లీ మీడియా హాల్లో హరీష్ మాట్లాడుతూ.. ' నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నీళ్ల హక్కులను కాపాడటం కోసం కేసీఆర్ పోరాటం చేశారు. కృష్ణా నదీ జలాల పున:పంపిణీని కేసీఆర్ సాధించారు. గోదావరిలో తెలంగాణకు 968 టీఎంసీలు,ఏపీకి 531 టీఎంసీలు వచ్చాయి. కేసీఆర్ సీఎం అయ్యాక గోదావరిపై ప్రాజెక్టులు స్టార్ట్ చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు సైలెంట్ గా ఉన్నారు. నేను మాట్లాడిన తర్వాత రెండు రోజుల క్రితం లెటర్ రాశామని లెటర్ రిలీజ్ చేస్తున్నారు. గోదావరి జలాలపై ఏపీ కన్ను పడింది. జనవరి 30 న ఢిల్లీలో రెండు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారుల మీటింగ్ జరిగింది. తెలంగాణ నుంచి వెళ్లిన అధికారులు డూడూ బసవన్నల్లా తల ఊపారు. గోదావరిలో ఏ రాష్ట్రానికి కేటాయింపులు లేవని సీడబ్ల్యూసీ చెప్పింది. ఫిబ్రవరి 12 వ తేదీన తెలంగాణకు మినిట్స్ వచ్చాయి. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దాసోహం అయ్యారా , రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రాన్ని ఏపీకి తాకట్టు పెట్టారా...?' అని ప్రశ్నించారు.

## రాహుల్ను విమర్శిస్తే పెద్దోళ్లు అవ్వరు

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనే ముందు మంత్రి సీతక్క బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై నిప్పులు చెరిగారు. లోక్సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని విమర్శిస్తేనే తాను పెద్ద నాయకుడిని అవుతానని కేటీఆర్ భ్రమపడుతున్నారని ఎద్దేవా చేశారు. తనను ఎవరూ గుర్తించడం లేదనే ఫ్రస్టేషన్లో రాహుల్ గాంధీని నిందించడాన్ని కేటీఆర్ అలవాటుగా మార్చుకున్నారని ఆమె మండిపడ్డారు. అసెంబ్లీ ఆవరణలో మంత్రి సీతక్క మీడియాతో ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన 'ఉచిత బస్సు' వంటి ప్రజా ప్రయోజన పథకాలను కూడా కేటీఆర్ ఓర్వలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. బీజేపీ వైఫల్యాలపై మాట్లాడాల్సి వస్తే కేటీఆర్కు వణుకు పుడుతుందని, అందుకే తమ ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, చట్టబద్ధత గురించి మాట్లాడే హక్కు కేటీఆర్కు లేదన్నారు. ముఖ్యంగా మొయినాబాద్లోని ఫామ్హౌస్లో జరిగిన డ్రగ్ పార్టీ కేసును ప్రస్తావించారు. 'కేటీఆర్ ముందు మీ పార్టీ నాయకుల డ్రగ్స్ దందా గురించి మాట్లాడు. బీఆర్ఎస్ నాయకులు తమ వారసత్వాన్ని ఫామ్హౌస్లలో డ్రగ్ పార్టీల రూపంలో కొనసాగిస్తున్నారు. డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ పార్టీ నేతపై చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, కేటీఆర్ ఈ సంస్కృతిని ఎలా ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతోందని' ఆమె ఘాటుగా విమర్శించారు.తెలంగాణ శాసనసభ, శాసనమండలి బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 11.45 గంటలకు ప్రారంభమయ్యాయి. కొత్త గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఆయన స్పీచ్ పూర్తయ్యాక సభ మరుసటి రోజుకి వాయిదా పడుతుంది.

# మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**4 కోట్ల 60 లక్షలతో 228 యూనిట్లు జిల్లాకు కేటాయింపు.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మార్చి 16:-** మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 7 లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు



కంట్రోల్ సెట్ లను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు మార్చి 24 లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ https://tgobmms.cgg.gov.in లో నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సైబర్ మోసాలు,రోడ్డు భద్రతపై అవగాహన

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి 16** సోమవారం గ్రామీణ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి నేరాలను నివారించేందుకు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో రాంపల్లి గ్రామంలో సైబర్ మోసాలు,రోడ్డు భద్రత రాష్ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ... ప్రజలు పోలీసులతో సహకరిస్తూ చట్టాలను పాటిస్తే నేరాలను సమర్థవంతంగా తగ్గించవచ్చని తెలిపారు. గ్రామస్థులకు సైబర్ నేరాల నుండి ఎలా జాగ్రత్తపడాలి, అనుమానాస్పద ఫోన్ కాల్స్,ఓటీపీలు, లింకులు ఇతరులతో పంచుకోకూడదని వివరించారు.అదే విధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం,హెల్మెట్ వినియోగం,అతివేగం నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ



తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.గ్రామంలో మద్యపానం నిషేధం అమలు చేయాలని,బెల్ట్ షాపులు నిర్వహించకూడదని,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామ అభివృద్ధి ఆరోగ్యకరమైన వాతావరణం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని పోలీసులు



అభినందించారు.రాంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలు కూడా మద్యపాన నిషేధం అమలు చేయడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీడీఓ శ్రీనివాస్, పీహెచ్‌సీ డాక్టర్, పోలీస్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పరిధిలోని యూజీడీల నిర్మాణంపై పూర్తిస్థాయి విచారణ జరపాలి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని 16** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కి సంబంధించిన 13 కోట్ల 70 లక్షల రూపాయలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి ఏడు ప్యాకేజీలుగా టెండర్లకు పిలవడం జరిగింది అందులో జరిగిన అవినీతిపై విచారణ జరిపి విచారణ జరిగేంతవరకు అట్టి బిల్లులు చెల్లించకుండా చర్యలు తీసుకోవాలని అవినీతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ 41 వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య సోమవారం రోజున పెద్దపల్లి లో జరిగిన ప్రజావాణి లో కలెక్టరేట్ ఏ.ఓ కి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగాసూర్య మాట్లాడుతూ... “రామగుండం నగరపాలక సంస్థ లో ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కి సంబంధించిన 13 కోట్ల 70 లక్షల రూపాయలకు సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిమిత్తం ఏడు ప్యాకేజీలుగా టెండర్ల పిలవడం జరిగిందని కానీ రామగుండం కార్పొరేషన్ లో గల కాంట్రాక్టర్లు సిండికేట్ గా మారి 0.5 టు 1.5% లెస్ పర్సంటేజ్ తో ఆ పనులను దక్కించుకోవడం వెనుక అధికారులు కాంట్రాక్టర్లు భారీ అవినీతికి పాల్పడ్డట్టుగా స్పష్టంగా కనిపిస్తుందని వారు ఆరోపించారు. అంతేకాకుండా ఇట్టి టెండర్ పనులు ఆర్సిసి పైపులు వినియోగించడంతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నాణ్యతతో నిర్మించడం చాంబర్లను నాణ్యతతో కట్టాలని వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ అట్టి టెండర్స్ పొందిన కాంట్రాక్టర్లు నాసిరకం పనులు నిర్వహించారని ఆర్సీసీ పైపులకు బదులుగా మట్టి పైపులను వాడి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా యూజీడీలు నిర్మించారని సూర్య ఆరోపించారు.వాస్తవంగా సి.డి.ఎం.ఏ నిబంధనల ప్రకారం ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కార్మికుల జీతభత్యాలకు గాని మున్సిపల్ ఎమర్జెన్సీ వ్యవహారాలకు గాని వాడాల్సి ఉన్నప్పటికీ కమిషన్లకు ఆశపడి ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు కార్పొరేషన్ లో గల ట్రాక్టర్లు కుమ్మక్కై ఆ యొక్క డబ్బును అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఏడు ప్యాకేజీలుగా కేటాయించే విధంగా చేసుకొని అతి తక్కువ లెస్ పర్సెంటేజ్ తో ఈ పనులు దక్కించుకోవడం జరిగిందని అన్నారు. అలా దక్కించుకోవడం వల్ల ఇటు కార్పొరేషన్ కు అటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రామగుండం కమిషనర్ ఇట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి క్వాలిటీ కంట్రోల్ విభాగంతో నాణ్యత ప్రమాణాలు చెక్ చేయడంతో పాటు ఈ అవినీతిలో భాగస్వామ్యమైన అధికారుల పైన కాంట్రాక్టర్ల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విచారణ పూర్తయినంతవరకు ఇట్టి బిల్లులను చెల్లించకుండా ఉండాలని సూర్య డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు అట్టి బిల్లులు చెల్లిస్తే రేపు శాఖాపరమైన న్యాయపరమైన చర్యలకు బలికాక తప్పదని సూర్య హెచ్చరించారు.



# 4ఇంక్లైన్ ఈద్గాను పరిశీలించిన మేయర్

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని16** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లు ప్రార్థన చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని రామగుండం నగరపాలక మేయర్ మహంకాళి స్వామి అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 4 ఇంక్లైన్ ఈద్గాను ఆయన సోమవారం సందర్శించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ... రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈద్గా వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈద్గా ప్రాంగణంలో శుభ్రత,తాగునీటిసదుపాయంలైటింగ్, పారిశుధ్య ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.రంజాన్ పవిత్ర మాసం ముస్లింలకు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి ఉందని, ఈ సందర్భంగా వారు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తారని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే ఎల్లప్పుడూ మైనార్టీ సోదర సోదరీమణుల అభ్యున్నతికికట్టుబడ ఉంటారని,వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అండగా నిలుస్తారనిచెప్పారు. అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలోని అన్ని ఈద్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే రాజ్



ఠాకూర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో,కార్పొరేటర్లుమైనార్టీ నాయకులు, మసీదుల కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి అధికారులకు వినతి




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని16** సోమవారం రోజున వేసవి ఎండల దృష్ట్యా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పనివేళలు మార్చాలని సింగరేణి ఆర్ జీ వన్ ఎస్ ఓ టు జి ఎం చంద్రశేఖర్ కి, సివిల్ డీజీఎంవరప్రసాద్ కి, ఫారెస్ట్రీ మేనేజర్ బానోత్ కర్ణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ శనగల శ్రీనివాస్ మాట్లాడుతూ... రోజురోజుకు పెరుగుతున్న ఎండల వేడితో కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురవుతున్న పరిస్థితి ఉన్నది. కాంట్రాక్టు కార్మికులకు పనివేళలో మార్చడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాల్సిన సింగరేణి యాజమాన్యం ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవిని తట్టుకునే విధంగా తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పని వేళలు మార్చే విధంగా తగు చర్యలు తక్షణమే తీసుకోవాలని సింగరేణి అధికారులకు విజ్ఞప్తి చేశారు.


## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాసం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని16** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్ మార్కండేయ కాలనీలోని అంగన్వాడి సెంటర్‌లో టీచర్ మణెమ్మ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉదయం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం, చిన్నారులకు అన్నప్రాసన మరియు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 59వ డివిజన్ కార్పొరేటర్ బాలసాని తిరుపతి గౌడ్ తో పాటు కార్పొరేటర్ దూళికట్ట సతీష్ హాజరై గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించి ఆశీర్వదించడంతో పాటు చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

ఈసందర్భంగామాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి మరియు గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన వారికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అంగన్వాడి సిబ్బంది సమాజంలో తల్లీబిడ్డల ఆరోగ్యం, పిల్లల విద్యాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు అభినందనీయం అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ సూపర్ వైజర్, టీచర్, ఆయా లతో పాటు అధిక సంఖ్యలో పిల్లల తల్లులు పాల్గొన్నారు..ధూళికట్ట సతీష్ (BA, LLB) కార్పోరేటర్-50వ డివిజన్‌జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యాల్ల హరీష్ రెడ్డి



**ఆటో యూనియన్ నాయకుడి కూతురు వివాహానికి ఆర్థిక సహాయం**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన పలు వివాహాలకు వి హెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఆటో యూనియన్ నాయకుడు ఈర్ల ఐలయ్య కుమార్తె వివాహానికి హాజరైన హరీష్ రెడ్డి, వివాహ ఖర్చుల కోసం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ముఖ్యంగా పేద ఆటో డ్రైవర్లకు అండగా నిలిచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, కడార్ల శ్రీధర్, మాటేటి రాజేశం, బండి రాజు, ఎల్కపల్లి అంజయ్య, ఎంపెల్లి నారాయణ, బూరుగు వంశీ, క్రిష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం తెలంగాణకే గర్వకారణం

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ :** ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు మరియు తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు.

## కల్వకుర్తి డివిజన్ స్వేరోస్ నూతన కమిటీ ఎన్నిక



కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు గా పోలె చంద్రశేఖర్.
ప్రధాన కార్యదర్శి గా ముత్యాల రమేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి డివిజన్ నూతన కమిటీ ని కల్వకుర్తి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులుగా పోలె చంద్రశేఖర్,జనరల్ సెక్రటరీగా ముత్యాల రమేష్ నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ. డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ స్థాపించిన స్వేరోస్ నెట్వర్క్ ను ముందుకు తీసుకెళ్తామని అక్షరమే ఆయుధం గా పని చేస్తున్న ప్రవీణ్ కుమార్ ఆశయాల కోసం పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరోస్ అరేకంటే మల్లయ్య, విజయ్ కుమార్, నాగేష్, మల్లేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు వట్టేపు కిషోర్, శశి, ముత్యాల నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మధూ వెంకట్ రెడ్డి,డైరెక్టర్ లు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో బల భీమాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి, నిర్వహణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుడి చైర్మన్ గా మధూ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ లు జంగమ్మ,కాకి రాములు, అశోక్ రెడ్డి, చంద్రయ్య, ఎన్నికయ్యారు. బల బీమాంజనేయ స్వామి దేవాలయంలో గుడి నిర్వాహణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకం, పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బల బీమంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలతో కలిసి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో , ఈ ఓ స్నేహలత, ప్రవీణ్,అర్చకుడు నరసింహ మూర్తి, సర్పంచ్,నిర్మల శ్రీశైలం, ఉప సర్పంచ్ ఆంజనేయులు,కాకి కృష్ణ, ప్రవీణ్,శివ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నక్క రాజు యాదవ్ మరణం విషాదకరం



మృతదేహానికినివాళులర్పించిన ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మున్సిపల్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రాజు యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయశీ తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బందు మిత్రులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి




సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఉదయం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ యుద్ధం వలన వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి గ్యాస్ సిలిండర్ దొరకడం లేదు. యుద్ధం పేరుతో నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారు. ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగే ధరలను అదుపు చేసి యుద్ధాన్ని ఆపేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ అనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి దార దాసు, సిపిఐ మండల నాయకులు నేరటి రాజు, వడ్డేమాన్ యేసు, శివుడు, వానరాశి శివ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

'ఖని' దంపతుల దుర్మరణం
ఉప్పల్-బోడుప్పల్ మార్గంలో వెనుక నుంచి ఢీకొట్టిన కారు
సురక్షితంగా బయటపడ్డ కుమారుడు సహస్రాన్
గోదావరిఖనిలో విషాద ఛాయలు

**అగ్ని ధార న్యూస్, (రామగుండం):** భాగ్యనగరంలో జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం గోదావరిఖని (ఖని) ప్రాంతానికి చెందిన ఒక నిండు కుటుంబాన్ని చిదిమేసింది. అతివేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో భార్యాభర్తలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిదారక ఘటన ఉప్పల్-బోడుప్పల్ మార్గంలో చోటుచేసుకుంది.

**ఘటన వివరాలు:**

స్థానిక వివరాల ప్రకారం.. గోదావరిఖని సీఎస్పీ కాలనీకి చెందిన మర్రి ప్రశాంత్, శ్రావణి దంపతులు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లోని రాంనగర్‌లో నివాసం ఉంటున్నారు. సోమవారం నాడు వీరు ఉప్పల్‌లో ఉంటున్న తమ సోదరి ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ప్రశాంత్ వాహనాన్ని నడుపుతుండగా, వెనుక భార్య శ్రావణి, కుమారుడు సహస్రాన్ ఉన్నారు.

?వీరు ఉప్పల్-బోడుప్పల్ ప్రధాన రహదారిపై వెళ్తుండగా, వెనుక నుంచి అతివేగంగా దూసుకొచ్చిన ఒక కారు వీరి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి దంపతులిద్దరూ గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడటంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందారు. అదృష్టవశాత్తూ వీరి కుమారుడు సహస్రాన్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.

**సొంత ఊరిలో విషాదం:**

ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రశాంత్, శ్రావణిల మరణవార్త తెలియగానే వారి స్వస్థలమైన గోదావరిఖనిలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను మంగళవారం ఉదయం గోదావరిఖనికి తీసుకురానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంథని నియోజకవర్గంలో పేదల సమస్యలు పరిష్కరించాలి

దళిత నాయకుడు ఊట్ల శ్రీను డిమాండ్

**అగ్నిధార న్యూస్ ,(మంథని):** మంథని నియోజకవర్గంలో పేద ప్రజల జీవన పరిస్థితులు ఇప్పటికీ మారలేదని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని వారికి గౌరవప్రదమైన నివాస సౌకర్యాలు కల్పించాలని దళిత నాయకుడు ఊట్ల శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశం ఏర్పడి 79 సంవత్సరాలు గడిచినా కూడా నియోజకవర్గంలో కొంతమంది పేదలు ఇప్పటికీ గుడిసెల్లోనే జీవనం కొనసాగించడం బాధాకరమన్నారు. ప్రజా పాలనను అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ పేదల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని విమర్శించారు. మంథని నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు ఉన్నప్పటికీ పేదల జీవన స్థితిగతులు మారకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పేదలకు గృహాలు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తాము కృషి కొనసాగిస్తామని ఊట్ల శ్రీను తెలిపారు.

## రామగుండంలో లారీ డ్రైవర్ అదృశ్యం



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ నేరెళ్ల రాములు ఈ నెల 14వ తేదీ నుండి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం రాములు మార్చి 14న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని చెప్పారు. ఆయన కుమార్తె వివాహం మరుసటి రోజు ఉండటంతో ఇంటి పనుల నిమిత్తం బయటకు వెళ్లినట్లు తెలిపారు. నేరెళ్ల రాములు స్వస్థలం కరీంనగర్ సమీపంలోని వెలిచాల గ్రామం అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆయన గురించి ఎలాంటి సమాచారం లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా రాములు గురించి సమాచారం తెలిసిన వారు 9849512849 నంబర్‌కు సంప్రదించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ఆదేశం.

**అగ్ని ధార న్యూస్ ,(జగిత్యాల):** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, వినతులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఆర్డీఓలతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని తెలిపారు. అందిన ఫిర్యాదులపై శాఖల వారీగా అధికారులు సానుకూలంగా స్పందించి సమగ్రంగా విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు అందాయని తెలిపారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ కార్మికుల పనివేళలు మార్చాలని వినతి

వేసవి దృష్ట్యా మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని విజ్ఞప్తి

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** వేసవి ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పనివేళలను మార్చాలని కార్మిక సంఘాల నాయకులు సింగరేణి అధికారులకు వినతి పత్రం అందజేశారు. సింగరేణి ఆర్జీ-1 ఎస్ఓ-2 జీఎం చంద్రశేఖర్, సివిల్ డీజీఎం వరప్రసాద్, ఫారెస్ట్రీ మేనేజర్ బానోత్ కర్ణలకు సోమవారం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ శనగల శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతతో కాంట్రాక్ట్ కార్మికులు వడదెబ్బకు గురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పనివేళలను మార్చడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించేందుకు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పనివేళలను అమలు చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలంలో కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కూడా కోరారు.

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం

అభినందనలు తెలియచేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణకు చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ 2025 పురస్కారం లభించడం పట్ల, సిధారెడ్డి కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిన కవి నందిని సిధారెడ్డి గారు రాసిన "అనిమేష" కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం దక్కడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. సిధారెడ్డి కరోనా మహమ్మారి కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను చిత్రీకరించడంవల్ల తనకు సమాజంపట్ల ఉన్న నిబద్ధతను, అలాగే తనలోనున్న ఆర్ద్రతను తెలియజేస్తుందని, వార

## అమెరికాతో అసమాన ఒప్పందాలను రద్దు చేయాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్ భీమన్న

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం),:** భారత్ వ్యవసాయ, పాడి తదితర రంగాలకు నష్టం కలిగించేలా అమెరికాతో కుదుర్చుకున్న అసమాన ఒప్పందాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్ భీమన్న డిమాండ్ చేశారు. సోమవారం రామగుండంలో నిర్వహించిన ఏఐకేఎంఎస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధానాలతో ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తున్నారని విమర్శించారు. అమెరికాతో కుదిరిన ఒప్పందాల ప్రకారం భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై అధిక సుంకాలు విధిస్తుండగా, అమెరికా నుంచి దిగుమతులపై తక్కువ సుంకాలు ఉండటం అసమాన ఒప్పందమని పేర్కొన్నారు. ఈ ఒప్పందాల వల్ల దేశంలోని వ్యవసాయ, పాడి రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని తక్షణమే ఆపాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. యుద్ధాన్ని సాకుగా చూపించి కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచిందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఏప్రిల్ 4, 5 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాల కరపత్రాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దాముఖ లచ్చన్న, టీ రమేష్, వై శ్రీనివాస్, పోచమల్లు రాజు, రవి, భాను, తిరుపతి, ఎల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు బడ్జెట్ కేటాయించాలి

హరీష్ రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆటో జేఏసీ వినతి

**అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):** ఆటో కార్మికుల సమస్యలను అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించి ఆటో రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఆటో జేఏసీ రాష్ట్ర నాయకులు బీఆర్ఎస్ నేతలను కోరారు. సోమవారం హైదరాబాద్ ఫిలింనగర్‌లో మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో ఆయనను కలిసిన ఆటో జేఏసీ రాష్ట్ర బృందం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించింది. అలాగే నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలను కూడా కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆటో జేఏసీ నాయకులు మాట్లాడుతూ అద్దె ఇళ్లలో నివసిస్తూ కష్టాలతో జీవిస్తున్న ఆటో కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఉపాధిపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో పోరాడతామని బీఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ గూడెం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే దస్తగిరి (చోటు) తదితరులు పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్‌లో ప్రముఖులను కలిసే కార్యక్రమానికి మదన్న, ఎస్కే దస్తగిరి చేసిన కృషిని మంద రవికుమార్ అభినందించారు.

## హైదరాబాద్‌లో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తా




మంత్రి వివేక్ వెంకటస్వామి

**అగ్ని ధార న్యూస్ ,(హైదరాబాద్):** హైదరాబాద్ నగరంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ అనుమతి తీసుకొచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. సోమవారం మెట్టుగూడలో గ్లోబల్ క్రిస్టియన్ లా బోర్డ్ కార్యాలయాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్లోబల్ క్రిస్టియన్ లా బోర్డ్ స్థాపన మంచి పరిణామమని అన్నారు. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ బోర్డ్ సమర్థవంతంగా పని చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద మరియు అవసరమైన క్రైస్తవులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ బోర్డ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా క్రైస్తవులకు అవసరమైన లీగల్ సహాయం అందించడంలో ఈ లా బోర్డ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. క్రైస్తవ మైనారిటీ సంక్షేమంలో మహిళల అభివృద్ధి కూడా ముఖ్యమని మంత్రి చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్రైస్తవ మహిళలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

పీకే రామయ్య కాలనీలో పనులు ప్రారంభం

**అగ్నిధార న్యూస్, (రామగుండం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ పీకే రామయ్య కాలనీలో నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరాశ్రయులకు స్థిర నివాసం లభిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమం కోసం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో తాము పనిచేస్తున్నామని చెప్పారు. నూతన ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్ల గుంతలు పూడ్చించిన 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష--రాకేష్

**అగ్ని ధార న్యూస్ ,(మెట్‌పల్లి):** మెట్‌పల్లి పట్టణంలోని 15వ వార్డులో రోడ్లపై ఏర్పడిన గుంతల వల్ల వాహనదారులు, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష--రాకేష్ తక్షణ చర్యలు చేపట్టారు. మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి గుంతలు ఉన్న ప్రాంతాల్లో అలాగే మట్టి రోడ్లు సరిగా లేని చోట్ల మట్టితో తాత్కాలిక మరమ్మతులు చేయించి రహదారులను సవరించారు. దీంతో స్థానికులు, వాహనదారులు కొంత ఊరట పొందారు. ఈ సందర్భంగా అరిగెల రాకేష్ మాట్లాడుతూ వార్డులో రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లతో చర్చించి రోడ్లు బాగా లేని ప్రాంతాల్లో కొత్త రోడ్లు వేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీసీ రోడ్డు సదుపాయం లేని చోట్ల కూడా త్వరలోనే సీసీ రోడ్లు నిర్మించేలా కృషి చేస్తామని చెప్పారు.

తమ వార్డు సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కల్వకుర్తి నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యం

**ప్రముఖ రేడియంట్ అప్లినెన్సెస్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి తుక్కుగూడ లోని ఈ-సిటీ గల ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో మంచి గుర్తింపు పొందిన సంస్థ అయిన రేడియంట్ అప్లినెన్సెస్ ఉ ఎలక్ట్రానిక్స్ మరియు అంతర్జాతీయ స్థాయిలో టెలివిజన్,ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీలో ముందున్న స్కై వర్త్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఈ కంపెనీలు దేశవ్యాప్తంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎలక్ట్రానిక్స్ తయారీ, అసెంబ్లీ, టెక్నికల్ ఆపరేషన్స్, క్వాలిటీ కంట్రోల్, ప్యాకేజింగ్, లాజిస్టిక్స్ వంటి అనేక రంగాలలో



ఉద్యోగాలను అందిస్తున్నాయని తెలుపుతూ. కల్వకుర్తి నియోజకవర్గంలోని మరియు పరిసర ప్రాంతాల యువతకు కూడా ఈ సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ముఖ్యంగా స్థానిక నిరుద్యోగ యువతకు బస్ సౌకర్యం మరియు వసతి సదుపాయాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా తమ వంతు సహకారం అందించాలని కంపెనీ ప్రతినిధులను కోరడం జరిగిందని తెలిపారు, అలాగే.ఇప్పటికే యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలతో నిరుద్యోగ యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని, భవిష్యత్తులో కల్వకుర్తి యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు తీసుకురావడమే తన లక్ష్యమని,

నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను అధిగ మించేందుకు గొప్ప సంకల్పంతో తన వంతు ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికె అంబలి కేంద్రం ప్రారంభం

**స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద అంబలి కేంద్రము మరియు చలివేంద్రము ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మున్సిపల్ పట్టణ కేంద్రము ప్రయాణికుల ప్రాంగణం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు వారి దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, గంప వెంకటేష్, గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి దారమోని గణేష్, పూరి రమేష్ ,సుశీల, ఈశ్వరయ్య ,వెంకటయ్య,వెంకటేష్, పోల నరేష్, శివ, నరసింహ



,శ్రీనివాసులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి బాపులే గురుకులాన్ని టాప్‌లో ఉంచండి

**కరీంనగర్** : తిమ్మాపూర్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ.విద్యార్థులతో మాట్లాడివస తుల కల్పన పై ఆరాఅధికారులకు దిశా నిర్దేశం.అత్యుత్తమ విద్యా బోధనకు కేరాఫ్ అడ్రస్ గా మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాన్ని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించి గురుకులాన్ని టాప్ లో నిలబెట్టాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. మెనూ ప్రకారం టిఫిన్ లంచ్ పెడుతున్నారా..విద్యాబోధన ఎలా ఉంది వసతులు సౌకర్యాలు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని బాగున్నాయని విద్యార్థులకు సమాధానం ఇచ్చారు. అనంతరం స్టాఫ్ రూము, వాష్రూమ్స్ వంటగది స్టోర్ రూమ్ డార్మెటరీ గదులను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యము పప్పులు ఇతర సామాగ్రిని పర్యవేక్షించారు. సామాగ్రికి సంబంధించిన ఎక్స్పైరీ డేట్ ను తరచు చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గురుకులంలో చేపట్టిన మోడ్రన్ కిచెన్ ఆధునికరణ పరులను పరిశీలించారు. గురుకులంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని వసతుల కల్పన.. మెనూ ప్రకారం భోజనం కల్పించే



విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని సూచించారు. గురుకులంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. శానిటేషన్ సమస్త తలెత్తకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గురుకులంలో కోతుల బెడద ఉందని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ కోతుల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గురుకులం అభివృద్ధి.. విద్యా బోధన..ఇతర అంశాలపై అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక గురుకుల ప్రిన్సిపాల్ సరిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత





**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ: మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిరుపేద కుటుంబ విద్యార్థికి చేయుత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం, గుండూరు గ్రామానికి చెందిన బోడా క్రాంతి, తండ్రి బీరప్ప అనారోగ్యాలతో బాధపడుతూ అకాల మరణం చెందారు. వారి యొక్క పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా క్రాంతి అబ్బాయి పూర్తి చదువు బాధ్యతను తాను తీసుకుంటానని గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం 6 వ తరగతి ఫీజుని చెల్లించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, దారమోని గణేష్,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 100 పాఠశాలలు తనిఖీ చేసిన జిల్లా అధికారుల బృందం





**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** డిసెంబర్ మొదటి తారీకు నుండి ఇప్పటి వరకు100 ప్రాథమిక పాఠశాలలను ఇన్స్పెక్షన్ పూర్తిచేసి వివిధ మండలాలలోని మండల విద్యా అధికారులకు సమాచారం తో పాటు రిపోర్ట్ అందజేయడం జరిగింది మనూరు మండలంలోని దోసపల్లి ప్రాథమిక పాఠశాల జిల్లా అధికారుల బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, జిల్లా టీం అధికారులు వహాబోద్దీన్, నిమ్మల కిష్టయ్య తనిఖీ చేయగా, అక్కడికి మనూర్ మండల్ విద్యాధికారి రాజ్ కుమార్ వచ్చి జిల్లా అధికార బృందానికి అభినందనలు తెలియజేయడం జరిగింది.మనూరు, నాగలిగిద్ద, మొగుడంపల్లి, జహీరాబాద్, ఝరాసంఘం వివిధ మండలాల విద్యాధికారులు రాజ్ కుమార్, నందకిషోర్, మొహమ్మద్ జాఫర్ అలీ, మాణయ్యా, శ్రీనివాస్ వివిధ పాఠశాలల సమాచారం తో పాటు, తనిఖీ రిపోర్ట్ అందజేసి,వివిధ ప్రాథమిక పాఠశాలల స్థితిగతులను తెలియజేయడం జరిగింది.100 ప్రాథమిక పాఠశాలలు పూర్తి చేసిన, ఇన్స్పెక్షన్ జిల్లా అధికారుల బృందానికి వివిధ మండలల విద్యాధికారులు అభినందనలు తెలియజేశారు.

## ఈనెల 30వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**20న రాష్ట్ర బడ్జెట్.. బీఏసీ సమావేశంలో నిర్ణయం**

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ , శాసన మండలి బడ్జెట్ సమావేశాలు ఈనెల 30వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ మేరకు సోమవారం స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 31 వరకు నిర్వహించాలని బీఆర్ఎస్ సభ్యులు కోరగా సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కాగా సోమవారం తొలిరోజు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం సమావేశం రేపటికి వాయిదా పడింది. ఈనెల 17,18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, 19న ఉగాది పండుగ సందర్భంగా ఉభయ సభలకు సెలవును ప్రకటించారు. 20న ప్రారంభమయ్యే సమావేశాల్లో అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మండలిలో శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 21న రంజాన్, 22న ఆదివారం సందర్భంగా ఉభయ సభలకు విరామం, 23 నుంచి సమావేశాలు కొనసాగనున్నాయి. అయితే బీఆర్ఎస్ కోరిక మేరకు ఆదివారం కూడా సమావేశం ఉంటుందని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు.

## బాధిత రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటాం

**సిద్దిపేట** : రింగ్ రోడ్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న బాధిత రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామనిజిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారుసోమవారం గజ్వేల్ సమీకృత కార్యాలయ సముదాయం లోని మీటింగ్ హాల్ లో రీజనల్ రింగ్ రోడ్డు వలన భూమి కోల్పోతున్న జగదేవ్ పూర్ మండలం చెబర్తి, అలాజీపేట, పిర్లపల్లి, ఇటిక్యాల గ్రామాల రైతులతో ఆర్బిటరేషన్ ప్రక్రియ గూర్చి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం గుండా రీజనల్ రింగ్ రోడ్డు వెళ్తున్నందున ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి ఒప్పుకోవడం శుభపరిణామం. మీప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోద యోగ్యమైన పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ నిర్మల తదితరులు ఉన్నారు.



# వేసవిలో దీన్ని తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు

**అత్యంత సహజమైంది, సురక్షితమైంది..**

**మంచి బ్యాక్టీరియా వృద్ధికి..**

సింథటిక్ కూలింగ్ డ్రింక్స్ కేవలం తాత్కాలిక చల్లదనం మాత్రమే ఇస్తాయి. కానీ గోండ్ కతిరా సహజ ప్రీబయోటిక్. ఇది జీర్ణాశయంలో ఉండే మంచి బ్యాక్టీరియా అయిన బైఫిడోబ్యాక్టీరియా, లాక్టోబాసిల్లస్ పెరగడానికి సహాయపడుతుంది. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందడానికి సరైన ఉపరితలాన్ని అందించడం ద్వారా , ఇది లోపలి నుండి పేగు అవరోధాన్ని బలపరుస్తుంది. అలాగే వేసవిలో డీహైడ్రేషన్ వల్ల మలబద్ధకం పెరుగుతుంది. గోండ్ కతిరాలో ఉన్న కరిగే ఫైబర్ మలాన్ని మృదువుగా చేసి సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. ఇది రాజ లాక్సేటివ్‌లా కడుపు నొప్పిని ఇవ్వదు. యాసిడ్ రిఫ్లక్స్ లేదా గ్యాస్ట్రోఓసోఫాగియల్ రిఫ్లెక్స్ డిసీజ్ (+జు=ణ) ఉన్నవారికి ఇది ఉపయోగపడుతుంది. నీటిలో నానబెట్టినప్పుడు జెల్‌లా మారి జీర్ణాశయ గోడపై రక్షణ పొరలా పనిచేస్తుంది. దీంతో కడుపులో మంట తగ్గుతుంది.

**బరువు తగ్గేందుకు..**

గోండ్ కతిరాలో ఉన్న అధిక ఫైబర్ వల్ల కడుపు త్వరగా నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువగా తినడం తగ్గుతుంది. ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. గోండ్ కతిరా హైడ్రోకలాయిడ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో నీరు నిల్వ ఉండేలా సహాయపడుతుంది. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్, అలసట తగ్గుతాయి. పరిశోధనల ప్రకారం గోండ్ కతిరా బ్లడ్ ప్యూరిఫైయర్‌గా కూడా పనిచేస్తుంది. ఇది పొట్టలో ఉన్న కొన్ని టాక్సిన్స్‌ను బైండ్ చేసి బయటకు పంపుతుంది. దీంతో కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. గోండ్ కతిరాలో క్యాల్షియం, మెగ్నీషియం వంటి మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి ఎముకలు, కండరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విధంగా గోండ్ కటిరా పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**సహజమైంది, సురక్షితమైంది..**

వేసవిలో గోండ్ కతిరాను తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వేసవిలో చాలా మంది కూల్‌డ్రింక్స్ ను తాగడానికి ఇష్టపడతారు. కానీ సింథటిక్ కూలింగ్ డ్రింక్స్‌లో ఫాస్ఫారిక్ ఆమ్లం, ఆర్టిఫిషియల్ స్వీట్‌నర్స్, కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణాశయానికి హానికరం. గోండ్ కతిరా మాత్రం సహజమైనది, శరీరానికి సురక్షితమైనది. కనుక వేసవిలో చల్లదనానికి సహజంగా లభించే గోండ్ కతిరా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే దీనిని తీసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని కూడా వారు చెబుతున్నారు. ఎండిన గోండ్ కతిరాను తీసుకోకూడదు. నీటిలో నానబెట్టిన తర్వాతే తినాలి. ఎండినదాన్ని మింగితే గొంతులో ఉబ్బి గొంతుకు అడ్డం పడడం వంటి సమస్యలు కలగవచ్చు.

**నీళ్లను బాగా తాగాలి..**

అలాగే దీనిని తీసుకునే వారు తగినంత నీరు తాగాలి. ఇది అధిక ఫైబర్ కలిగి ఉండటం వల్ల రోజుకు కనీసం 2–3 లీటర్లు నీరు తాగాలి. అలాగే కొందరిలో దీనిని తీసుకున్న తరువాత గ్యాస్ లేదా కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. గోండ్ కతిరా మందుల శోషణను నెమ్మదించవచ్చు. కాబట్టి మందులు తీసుకున్న కనీసం 2 గంటల తరువాత దీనిని తీసుకోవడం మంచిది. గోండ్ కతిరా సహజమైనది. లెమన్ షికంజీ లేదా పాలు వంటి పానీయాల్లో కలుపుకుని తాగడం వల్ల వేసవిలో చల్లదనం మాత్రమే కాదు, జీర్ణాశయ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# చెమటకాయలు పోవాలంటే...



వేసవి కాలం రానేవచ్చింది. ఈ కాలంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే సమస్య చెమట కాయలు. వీటి కారణంగా చర్మం దురద, మంట పెడుతూ ఉంటుంది. కొన్ని సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే చాలా సులభంగా ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. పెరుగు : చెమట కాయలు ఉన్న ప్రదేశంలో చల్లని పెరుగుని అప్లై చేసి 15 నిమిషాలు ఉంచాలి. తరువాత చల్లని నీటితో కడిగేసి మెత్త బట్టతో తుడవాలి. పెరుగులో సహజంగా ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ చెమట కాయలు రాకుండా చేస్తాయి. గంధం : గంధానికి చల్లని ఫుల్ ఫ్యాట్ మిల్క్ కలిపి ఆ మిశ్రమాన్ని చెమట కాయలు ఉన్న ప్రదేశంలో పట్టించి గాలికి ఆరనివ్వాలి. ఆ తరువాత చల్లని నీటితో కడగాలి. కలబంద : చెమటకాయలు ఉన్న ప్రదేశంలో కొంచెం కలబంద గుజ్జు రాస్తే త్వరగా తగ్గిపోతాయి. కలబందలో ఆస్ట్రిజెంట్ లక్షణాలు ఉండటం వలన చెమటకాయలు త్వరగా తగ్గటానికి సహాయపడతాయి. చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లను కూడా తగ్గిస్తుంది.

వెనిగర్ : టిష్యూ పేపర్‌ను తీసుకుని వెనిగర్‌లో ముంచి చెమట కాయలు ఉన్న ప్రదేశంలో అద్దాలి. ఇలా చేస్తే చెమట కాయలు త్వరగా తగ్గిపోతాయి. లవంగ నూనె : కాటన్ బాల్‌ను తీసుకుని లవంగ నూనెలో ముంచి చెమటకాయలు ఉన్న ప్రదేశంలో రాస్తే చెమట కాయలు తగ్గుముఖం పడతాయి. తరచూ ఇలా చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.

# పిల్లలను నిర్లక్ష్యం చేయొద్దు



నాన్న ఎలా ఉన్నావు వేడి బాగా పెరిగిపోతోంది. వాతావరణం మారుతున్నప్పుడే ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. సరే! కిందటి ఉత్తరంలో పెళ్లి గురించి రాసాను. ఈ ఉత్తరంలో పిల్లల పెంపకంలో జాగ్రత్తలు చెప్తాను. పెళ్లి అయ్యాక కుటుంబం వృద్ధి చెందక మానదు. ముఖ్యంగా సంతానం. పసిపిల్లల విషయంలో అత్యంత శ్రద్ధ వహించాలి. ఆరు నెలల వరకు ప్రసూతి సెలవు అనేది ఉంటుంది. ఆ తర్వాత పిల్లలను ఎలా చూసుకోవాలి అనే ఆందోళన మొదలవుతుంది. ఇంట్లో పెద్దవాళ్ళు ఉన్నప్పుడు, పసి పిల్లలను చూసుకోవడానికి ఒక మనిషిని పెట్టుకుని, పెద్దవాళ్లను పర్యవేక్షిస్తూ ఉండమని చెప్పాలి. ఒకవేళ అలా కుదరని పక్షంలో మీరు పని చేసే చోట బేబీ కేర్ సెంటర్ ఉంటే అందులో చేర్పించి, మధ్య మధ్యలో వెళ్లి చూసి రావాలి. వాళ్ళు ఏవిధంగా పిల్లలను చుసుకుంటారో తెలిసిన వాళ్ళ దగ్గర ముందుగా వాకబు చేసుకోవాలి. అలా కూడా కుదరని పక్షంలో ఇంటికి దగ్గరగా కానీ, ఆఫీస్‌కి దగ్గరగా కానీ బేబీ కేర్ సెంటర్ ఉంటే ముందు వివరాలు తెలుసుకుని, స్వయంగా ఒకటికి, రెండు సార్లు వెళ్లి చూసి, వాళ్ళు సీసీ కెమెరాలు పెట్టించినట్లు అయితే ఆ కనెక్షన్ మీ మొబైల్‌లో ఉండేలా చూసుకోవాలి. దీని వలన పిల్లలను వాళ్ళు ఎలా చూసుకుంటున్నారు, సమయానికి ఆహారం పెడుతున్నారా లేదా ఇవన్నీ మొబైల్‌లో చూసుకోవచ్చు. ఒకవేళ అది కూడా నచ్చలేదంటే తల్లిగా నీ బాధ్యత, ఉద్యోగం రెండు నిర్వర్తించాలనుకుంటే వర్క్ ఫ్రం హోమ్ చేస్తూ, పిల్లలను చూసుకునేందుకు ఒక మనిషిని పెట్టుకొవాలి. అప్పుడు పిల్లలు నీకళ్ల ముందే ఉంటారు. నువ్వూ ఉద్యోగం చేసుకోవచ్చు. గుర్తుంచుకోవల్సిన విషయం ఏమిటంటే ఇతరులను నమ్మి వారి వద్ద పిల్లలను వదిలెయ్యవద్దు. చుట్టుపక్కల వారి ఇళ్లల్లో కూడా వదిలి పెట్టవద్దు. తల్లిగా నీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని నా ఆకాంక్ష. పిల్లలను ఎప్పుడూ అలక్ష్యం చేయొద్దు నాన్న. నీ కోసం నేను చేస్తున్న ఉద్యోగం వదిలేసుకున్నాను. నీకంటే నాకు ఉద్యోగం ముఖ్యం కాదు అనిపించింది. అప్పుడు నేను ఉన్న పరిస్థితుల్లో నాకు ఉద్యోగం చాలా చాలా అవసరం. అయినా వదిలేసాను. నీవు కూడా నీ పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటావని ఆశిస్తూ..

# చల్లచల్లని హెల్తీ డ్రింక్స్

సమ్మర్ వచ్చేసింది. మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. ఈ టైమ్‌లో సాలిడ్ ఫుడ్స్ కంటే డ్రింక్స్ తాగడానికే అందరూ ఇష్టపడతారు. అలాంటప్పుడు కార్బోనేటేడ్ డ్రింక్స్ కాకుండా హెల్దీ డ్రింక్స్ తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఎండాకాలంలో శరీరాన్ని చల్లగా ఉంచేందుకు కొన్ని డ్రింక్స్ మనకి హెల్ప్ చేస్తాయి. అయితే వీటిని మనం ఇంట్లో ఉండే పదార్థాలతోనే తయారు చేసుకోవచ్చు. వీటి వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. అలాంటి డ్రింగ్స్ గురించి తెలుసుకుందాం...

**లస్సీ..**

కావాల్సిన పదార్థాలు: పెరుగు -- కప్పు, ఉప్పు -- చిటికెడు, యాలకులు -- రెండు, పుదీనా -- మూడు ఆకులు, పంచదార -- రెండు చెంచాలు, ఐస్ వాటర్ -- అర గ్లాసు.

తయారీ విధానం: మిక్సీ జార్‌లో పెరుగు, ఉప్పు యాలకులు, పంచదార, పుదీనా ఆకులు వేయండి. రెండు ఐస్ క్యూబ్స్ కూడా వేసి బాగా బ్లెండ్ చేయాలి. దీనిని మంచి ఎండగా ఉన్నప్పుడు తాగండి. ఎంతో హాయిగా అనిపిస్తుంది.

పుదీనా, పుచ్చకాయ జ్యూస్

కావాల్సిన పదార్థాలు: పుచ్చకాయ ముక్కలు -- కప్పు, పుదీనా ఆకులు -- ఆరు, ఉప్పు -- చిటికెడు, పంచదార లేదా తేనె -- రుచికి తగినట్లుగా, నానబెట్టిన సబ్జా గింజలు -- చెంచా

తయారీ విధానం: ముందుగా పుచ్చకాయ ముక్కల్లో నుంచి గింజల్ని తీసేయండి. వాటిని మిక్సీ జార్‌లో వేసి పుదీనా ఆకులు, ఉప్పు వేసి అరగ్లాసు నీరుపోసి మిక్సీ పెట్టండి. సాధారణంగా పంచదార వేయొద్దు. రుచిగా ఉండాలనుకుంటే కొద్దిగా పంచదార లేదా తేనె వేసుకోవాలి. దీనిని తాగితే హైడ్రేటెడ్‌గా ఉంటుంది. దాహం కూడా తీరుతుంది.

బాదం డ్రింక్

కావల్సిన పదార్థాలు: బాదం పౌడర్ -- ఆరు (నానబెట్టాలి), జీడిపప్పు పొడి -- నాలుగు స్పూన్లు, పంచదార -- అరకప్పు, కొబ్బరి -- అరకప్పు, యాలకుల పొడి -- పావు చెంచా, గుమ్మడిగింజలు -- చెంచా, దోసకాయ గింజలు -- చెంచా, తెల్ల నువ్వులు -- చెంచా.

తయారీ విధానం: ముందుగా మిక్సీ జార్‌లో నువ్వులు, కొద్దిగా నీరు పోసి పాలలా మిక్సీ పట్టాలి. అందులోనే నానబెట్టిన బాదం వేసి, కొబ్బరి పాలు కూడా వేసి కలపాలి. వీటన్నింటిని మిక్సీలో మెత్తగా మిక్సీ పట్టాలి. అందులోనే జీడిపప్పు పొడి, యాలకుల పొడి, గుమ్మడి గింజలు, దోసకాయ గింజలు, పంచదార కలిపి మిక్సీ పట్టండి. అంతే టేస్టీ బాదం జ్యూస్ రెడీ అయినట్లే. ఇందులో అవసరమనుకుంటే సబ్జా గింజలు కూడా వేయొచ్చు.

బెల్లం, చింతపండుతో..

కావాల్సిన పదార్థాలు: చింతపండు -- నిమ్మకాయ పరిమాణంలో, బెల్లం -- పావుకప్పు, పంచదార పొడి -- పావు చెంచా, యాలకులపొడి -- పావు చెంచా, నీరు -- ఐదు గ్లాసులు, ఉప్పు -- చిటికెడు, పచ్చకర్పూరం -- చిటికెడు, నిమ్మరసం -- సగం చెంచా.

తయారీ విధానం: చింతపండుని బాగా కడిగి నానబెట్టాలి. ఓ వెడల్పాటి గిన్నెలో ఐదు గ్లాసుల వేడి నీరు పోసి అందులో బెల్లం వేసి కరిగించండి. ఇప్పుడు అందులో చింతపండు రసం, యాలకుల పొడి, పచ్చ కర్పూరం, ఉప్పు వేసి కలపండి. చివరగా, నిమ్మరసం వేయండి. అంతే.. హెల్దీ డ్రింక్ రెడీ అయినట్లే.






# "విశ్వనాథ్ - సన్స్" టీజర్ రిలీజ్

## షూటర్ జీవితంతో ప్రేమకథ కలిపి వెంకీ అట్లూరి కొత్త ప్రయోగం

సౌత్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం "విశ్వనాథ్ ఘ సన్స్" పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతిభావంతుడైన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాత నాగవంశీ నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ సినిమాను సమర్పిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను మేకర్స్ విడుదల చేయగా, అది సోషల్ మీడియాలో మంచి స్పందనను అందుకుంటోంది. టీజర్‌ను పరిశీలిస్తే ఇది సాధారణ కమర్షియల్ సినిమా కాకుండా భావోద్వేగాలతో నిండిన స్పోర్ట్స్ డ్రామాగా ఉండబోతుందని అర్థమవుతోంది. ముఖ్యంగా ఓ షూటర్ స్పోర్ట్స్ పర్సన్ జీవితాన్ని, అతని కష్టాలు, విజయాలు, వ్యక్తిగత జీవితం చుట్టూ కథ నడుస్తున్నట్టు టీజర్‌లో చూపించారు. ఇందులో హీరో పాత్రకు గాఢమైన భావోద్వేగాలు, జీవితంలో ఎదురైన పోరాటాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో సూర్యకు జంటగా యువ నటి అమిత బైజు నటిస్తోంది. టీజర్‌లో వీరి మధ్య ఉండే ప్రేమకథ కూడా కథలో కీలక పాత్ర పోషించనున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా హీరో 40 ఏళ్ల వయసులో ఎదుర్కొనే ప్రేమకథను దర్శకుడు చాలా హృద్యంగా చూపించబోతున్నట్టు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఈ అంశం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. టీజర్‌లో విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. షూటింగ్ రేంజ్‌లో జరిగే సన్నివేశాలు, స్పోర్ట్స్ నేపథ్యంతో రూపొందించిన సన్నివేశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. వెంకీ అట్లూరి గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాలో కూడా భావోద్వేగాలను ప్రధానంగా చూపించబోతున్నట్టు టీజర్ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. మేకర్స్ ఇప్పటికే ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. స్పోర్ట్స్, ప్రేమ, భావోద్వేగాల మేళవింపుగా తెరకెక్కుతున్న "విశ్వనాథ్ ఘ సన్స్" సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుందా అనేది చూడాలి. టీజర్ మాత్రం సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేసింది.

## త్వరలోనే రిలీజ్

హీరో కిరణ్ అబ్బవరం కేఏ ప్రొడక్షన్స్, సుమైర స్టూడియోస్ నిర్మిస్తున్న "తిమ్మరాజుపల్లి టీవీ" మూవీ నుంచి 'ఊరు సాంగ్' రిలీజ్ న్యూ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్‌గా పరిచయమవుతున్నారు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా నుంచి 'ఊరు సాంగ్' రిలీజ్ చేశారు. వంశీకాంత్ రేఖన బ్యూటిఫుల్ గా కంపోజ్ చేసిన ఈ పాటకు సనరే సాహిత్యాన్ని అందించారు. మమత రమేష్ పాడారు. 'ఊరు సాంగ్' ఎలా ఉందో చూస్తే - 'కొమ్మ కొమ్మల్లో కోయిల కూయంగ, తెల్లవారే మా పల్లె పచ్చపచ్చంగ, ఎచ్చని ఎలుగు సీరే కట్టె సక్కంగ, ముగ్గుల పూలు పెట్టె మెరిసే అందంగ, గడపల తోరణాలే గంతులు వేసెనుగా, పువులా పరిమళాలే గాలులు వీచెనుగా, ముస్తాబవుతున్నాదీ శివరాతిరి పండక్కి ఊరు, చిన్నా పెద్దల్లోన మొదలయ్యేను జాతర జోరు..'అంటూ ఆహ్లాదకరమైన పల్లెటూరిలో జరిగే శివరాత్రి జాతర సందడిని, ఆ పండక్కి ఊరు ప్రజలంతా సన్నద్ధమయ్యే తీరును వర్ణిస్తూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.





## ఉగాది కానుక ఉస్తాద్ భగత్ సింగ్'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉగాది కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతుండగా, తాజాగా నిర్వహించిన గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ సినిమాపై మరింత హైప్‌ను తీసుకొచ్చింది.ఇదిలా ఉండగా, విదేశీ మార్కెట్‌లో ముఖ్యంగా యూఎస్‌లో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ మంచి స్పందనను అందుకుంటున్నాయి. ఇటీవలే ఈ చిత్రం 2 లక్షల డాలర్ల మార్క్‌ను దాటినట్లు సమాచారం. తాజాగా మరో మైలురాయిని అందుకుంటూ 10 వేలకుపైగా టికెట్లు విక్రయించబడినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. యూఎస్ మార్కెట్‌లో ఈ స్థాయి బుకింగ్స్ రావడం సినిమాపై ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం కూడా బుకింగ్స్ స్థిరంగా కొనసాగుతున్నాయి. రిలీజ్‌కు ఇంకా కొన్ని రోజులు ఉండటంతో, వచ్చే రోజుల్లో బుకింగ్స్ మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు పవన్ కళ్యాణ్ స్టైల్ యాక్షన్, హరీష్ శంకర్ మార్క్ కమర్షియల్ టచ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి. ఇక సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రమోషనల్ కంటెంట్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మించింది. ఉగాది సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్ మార్కెట్‌లో వస్తున్న అడ్వాన్స్ బుకింగ్స్ ఈ సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇప్పుడు రిలీజ్‌కు ముందు రోజుల్లో ఈ బుకింగ్స్ ఎంతవరకు పెరుగుతాయో చూడాలి.

# ఫస్ట్ డే షూట్‌లో పవన్ కల్యాణ్ నన్ను అడిగిన ప్రశ్న అదే

## ఉస్తాద్ భగత్ సింగ్ బ్యూటీ రాశీఖన్నా

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాశీఖన్నా కీ రోల్ పోషిస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా రాశీఖన్నా మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకుంది. పవన్ కల్యాణ్ సినిమా అని తెలియగానే చాలా ఎక్సయిట్‌మెంట్‌తో కథ వినకముందే సినిమాకు ఒకే చెప్పానంది రాశీఖన్నా. నా తొలి సినిమా నుంచి పవన్ కల్యాణ్ స్టార్‌డమ్ గురించి, పవనిజం గురించి చాలా వింటున్నా. అప్పటి నుంచి ఆయనతో ఒక్కసారైనా నటించాలని అనుకునేదాన్ని. ఉస్తాద్ భగత్ సింగ్‌తో నా కల నెరవేరింది. ఇందులో నేను శ్లోక అనే మోడ్రన్ యువతి పాత్రలో కనిపిస్తా. నాతోపాటు ప్రతీ పాత్ర కథలో చాలా ప్రాధాన్యత ఉంటుంది.ఇందులో నేను మాస్ సాంగ్‌లో కనిపిస్తా. ఆ పాటకు డ్యాన్స్ చేయడాన్ని, షూటింగ్‌ను చాలా బాగా ఎంజాయ్ చేశానంటూ చెప్పుకొచ్చింది. పవన్ కల్యాణ్ సాదాసీదాగా ఉండే వ్యక్తి. ఎప్పుడూ బుక్స్ చదువుతుంటారు. ఆయన తొలి రోజు షూటింగ్‌లో మీరు నటి అవ్వాలనుకున్నారా..? అని నన్ను అడిగారు. నిజానికి తాను ఐఏఎస్ ఆఫీసర్ అవుదామనుకున్నానని ఆయనతో చెప్పాను. పవన్ కల్యాణ్ తక్కువగా మాట్లాడుతారు.. కానీ ఆయన ప్రతీ మాటకు ఒక విలువ ఉంటుంది. ఆయన ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచిస్తుంటారంది రాశీఖన్నా. హరీష్ శంకర్‌కు మాస్ ఆడియెన్స్ పల్స్ చాలా బాగా తెలుసు. నిద్ర లేకుండా అవిశ్రాంతంగా సినిమా కోసం పనిచేశారు. 120 రోజుల్లో చేయాల్సిన షూటింగ్‌ను 40 రోజుల్లోనే పూర్తి చేశారు. సెట్స్‌లో తరచూ పంచ్ డైలాగ్స్ రాసేవారు. ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని చెప్పింది రాశీఖన్నా. ఇప్పుడే కామెంట్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ మూవీలో పార్థిబన్ విలన్‌గా నటిస్తుండగా.. గౌతమి, కేఎస్ రవికుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాద్ పాటలు కంపోజ్ చేస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పర్స్ ఎస్ థమన్ చేస్తున్నాడు.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com